**కథానిక**

# గురుపీఠం

(అవంతి)

గురు మర్యాదలన్నీ ఆయాక "సెలవిప్పించండి" అన్నాడు, సుబ్బారాయుడు. రామానుజాచారి సంగ్రహంగా తనకూ, అన్న వెంకటాచారికీ నడుస్తున్న పేచీ వివరించేడు.

"మా నాన్నగారికి మేము ముగ్గురం. జ్యేష్ఠుడు వెంకటాచారి బి. ఏ., పోస్టలులో వుద్యోగం. కనిష్ఠుడు ఎం. టెక్కో ఏదో అంటారు చదివేడు., బొంబాయిలో వుద్యోగం. మధ్యముణ్ణి నేను, భగవత్సేవ చేసుకొనే యోగం వుంది కాబోలు, చదువంట లేదు."

"అల్లరి చిల్లరగా తిరిగేరు?"

—అన్న వెంకటాచారి చెప్పిన సమాచారాన్ని సుబ్బారాయుడు అందించేడు.

"మా పితృపాదులు మరణశయ్య మీద మా ముగ్గురినీ పిలిచేరు. వాళ్ళతో "మీకు చదువు లున్నాయి, వుద్యోగా లున్నాయి, ఏమీ లేకుండా నిరాధారంగా వున్నది నడిమివాడే. వాడిదీ గురుపీఠం"—అన్నారు ఖండితంగా.

సుబ్బారాయుడు గొంతులో గ్లాని పినబడింది. "రామానుజ!"

"ఈవేళ మా జ్యేష్ఠుడు రిటైరయివచ్చి ఈ పీఠం నాకు రావాలంటున్నారు."

"............"

"మరణశయ్యమీద పితృపాదులు తెలిపిన కోరికను, ఇచ్చిన ఆజ్ఞను ఇరవయ్యేళ్ళ అనంతరం ఈవేళ కూడదనడం పితృద్రోహం."

సుబ్బారాయుడు బలపరిచేడు.

"అక్షరాలు వంటబట్టక, జులాయిగా తిరిగిన చిన్నవానికి, బ్రతుకు తెరువైన గురుత్వం లేకుండా చెయ్యడం అమానుషం."

"నిజం చెప్పేరు."

"అంతా బాగానేవుంది, కాని...."

"మీరు గ్రామంలో పెద్దలు. సెలవివ్వండి"

"మా అజ్ఞానాన్నీ, దైవభక్తినీ డబ్బుగా మార్చుకోడానికి ఏం పేరు పెట్టాలో తోచడం లేదు."

రామానుజాచారి తెల్లబోయేడు కొంతసేపుండి సెలవు తీసుకొన్నాడు. ఎప్పటిలా తనూ లేచి, అవనతంగా, చేతులు జోడించి, వెనకడుగువేస్తూ సుబ్బారాయుడు "దాసోహం" చెప్పలేదు సరికదా, కూర్చున్న చోటి నుంచి లేవను కూడా లేదని గ్రహించడానికి రామానుజాచారి విద్వాంసుడు కానక్కర్లేదు.

## మంగోలియా ప్రజా రిపబ్లిక్ కవిత

### * సమరం *

*దోర్జిన్ గొంబొజవ్*

యుద్ధం
యజమాని లేని ఇల్లు
ఇల్లు లేని యజమాని
యుద్ధం
భర్త లేని భార్య
భార్య లేని భర్త
యుద్ధం
తండ్రి లేని కొడుకు
కొడుకు లేని తండ్రి
యుద్ధం
కాలు లేని ఒళ్లు
ఒళ్లు లేని కాలు
యుద్ధం
పశువు ల్లేని పచ్చిక బయలు
పచ్చిక బయలు లేని పశువులు
యుద్ధం
పొగలు సెగలూ
అంటు రోగాలూ, దుఃఖమూ
యుద్ధాన్ని అణచేస్తాం
అది జరక్కుండా చేస్తాం

### * సత్యం *

పి. పురెవ్‌సురెన్

బిడ్డకు తాతంటే యిష్టం లేదు
దట్టంగా పెరిగిన గడ్డం వెనక
దాగిన ప్రేమ, దయ చూసి
జడుసుకున్నాడు బిడ్డ.

అల్పబుద్ధి వాళ్ళకి
సత్యమంటే అయిష్టం;
సత్యం తొడుక్కొన్న దుస్తులు
గుచ్చుకుంటూ
మోటుగ వుంటాయి,